# "పాపం, అమాయకురాలు!"

కె. కుటుంబరావు గారు

మా పున్నయ్యమామను చూస్తే నాకు చాలా ఆపేక్ష! కాని ఆయన ఆ మాటన్నప్పుడల్లా నాకు వళ్ళు మండుకొచ్చేది ఇంకా ఆయనమాటలంతా నమ్ముతున్నారనే ఆయనధైర్యం! అందరికళ్ళల్లో తాను కారం చల్లుతున్నాడనే ఆయననమ్మకం! పదిహేనుసంవత్సరాలకింద మా కామమ్మత్త — "కామ్మత్త" అనే వాళ్ళం మేం, "గయ్యాళికామమ్మ" అనేవారు ఊళ్ళోవారు! — ఆమె కాపరానికివచ్చిన కొత్తలో భర్తమీద సవారి చెయ్యటం ప్రారంభించినప్పుడు, నాబోటిగాడెవడో పక్కనుండి "ఇదేమిటి, మామా?" అంటే, ఆయన చాలా నిర్లక్ష్యంగా "పోనీరా! దానితోనేమిటి? అమాయకురాలు!" అని ఏమన్నాడో మేమేమన్నామో, అదంతా జరిగిపోయింది పదిహేనుసంవత్సరాలు జరిగిపోయింది ఇప్పుడింకా మమ్మల్ని ఆవిధంగా మోస పుచ్చాలనుకోటం ఏమిటి? తెలీకడుగుతాను! మమ్మల్ని వెధవలు చెయ్యాలని ఉద్దేశమా? మామామను ఈ ముక్కలు మామాస్పష్టంగా అడిగాను

"కాదే, మామా! నువ్వేమో నిన్న ఆఫీసుకు అన్నంతినకుండాపోతివి రాత్రిఏడుగంటలకు కాని తిండి లేకపోయె ఆవిడేమన్నా చింతించనన్నా చింతించిందా? ఇన్నిసంవత్సరాలువచ్చి నిన్నామె సవతికొడుకును చూసినట్టు చూడటం ఏమిటి? నీఅసమర్థతకాదూ? ఎవరైనా నాకంటే నవ్విపోతారు. నిష్కారణంగా ఆమెను చెడగొట్టావు!"

మామామకు అమితఓర్పు ఆయనతో మాట్లాడుతున్నప్పుడు, నాఓర్పుకూడా తీసుకుంటున్నాడా అనిపించేది నాకు ఆయనఓర్పుచూస్తే నాఓర్పంతానశించి ఒళ్ళు కంపరంఎత్తేది.

"చూడు, రాముడూ! నిజంగా అది పాపం, ఉత్తఅమాయకురాలురా! —"

"చాల్లే! నువ్వుఅమాయకుడివి! ఎవడైనాఒక్కడు కాదంటే తలగొరికించుకుని గాడిదమీద ఊరేగుతాను. నిజంచెబుతున్నాను ఆవిడనోటికివెరిచి, మాకీపిచ్చిసమాధానాలు చెబుతావు నేను కనుక్కోలేనీ మాత్రం?"

"పోనీ, అదేఅనుకో!" అనేవాడు మాపున్నయ్య మామనవ్వుతూ అటువంటిమనిషితో ఏమిటిచెయ్యడం? పైగా ఆయనేదో చెప్పబోతుండగా నేను అడ్డంవచ్చాను అదేదో తెలుసుకునే అవకాశంలేదిప్పుడు

"మరయితేనిజమైన కారణంచెప్పు!" అన్నాను ఆయన్ను బయటికి లాగటానికి.

"నువ్వుచెప్పిందేనిజం!" అన్నాడాయన చలించకుండా

"నేను చెప్పిందబద్ధమైతే నువ్వు నిజంచెప్పు"

"నువ్వుచెప్పిందబద్ధంకాదు"

"అవుననీలోపల అనుకుంటూ కాదంటే ఏంప్రయోజనం?"

"నువ్వు నామాట నమ్మకపోతే ఏంచెయ్యను?"

"ఏమిటి? చెప్పునీమాట!"

"అంతావిని అబద్ధంఅంటావు."

"అన్ను!"

"నిజంగా పాపం దానికి తెలీదు, దానిచర్యవల్ల నేను కష్టపడుతున్నానని నాకు కోపంవస్తే అది గడగడలాడుతుంది అందుచేత నేను శాంతం అవలంబింపవలిసివచ్చింది"

నేను బిగ్గరగా నవ్వాను మామామకు కోపంరాలేదు!

"నువ్వు సాయంత్రందాకా తిండిలేకుండా ఉంటే నీకు కష్టమని ఆవిడకు తెలీదు కాదూ?" అన్నాను ఎగతాళిగా

"నేను కష్టంలేనట్టు నటిస్తాను"

"ఎందుకో?"

"దానిమనస్సు శాంతిగా ఉండటానికి"

"తిరిగి ఇంకోసారి అటువంటిపని నిరభ్యంతరంగా చెయ్యటానికి! నీకు కోపంవస్తే ఆవిడభయపడ్డం! నేనుచూడ్డం! ఇంతవరకెప్పుడన్నా వచ్చిందా కోపం?"

"ఆ! ఒకటిరెండుసార్లు!" అన్నాడు మామామ గడ్డంనిమురుకుంటూ

"నేనెన్నడూ చూడలేదు"

"చూసినా నువ్వు కనుక్కోలేవు!" అన్నాడాయన నవ్వుతూ

ఆయనఎదట నేను ఓడినట్టు ఒక్కవీసమైనా కనపడటం నాకిష్టంలేదు కాని అయన చెప్పినమాటలు ఒకటిరెండు యథార్థమే మొదటివిషయం మా "కామ్మత్త" గయ్యాళికాకపోతే చాలామంచిదే కాని ఆఒక్కకళంకమే ఆమెను గ్రహణం పట్టినట్లుపట్టి ఆమె ఇతరగుణాలు బయటికిరాకుండా చేసింది ఆవిడకు మాట తొందరపడి అనటం, నోటిదుడుకు జాస్తి ఏమాత్రం లోకజ్ఞానంలేదు. ఇంకొకరివిషయం విచారించటం మొదలేలేదు అందరూ తన్ను ఎదటనే గయ్యాళికామమ్మని పిలుస్తుంటే అదేమో పెద్దబిరుదనుకుని సంతోషించేది నలుగురమ్మలక్కలు ఆవిడచేత అడ్డమైనచాకిరీ చేయించుకోడానికి ఆమెను అభినందించేవారు మొగుణ్ణిఏడిపిస్తున్నందుకు ఆవిడామాటలన్నీ నమ్మేది!

ఆవిణ్ణంతా మగవాడికిందనే చూసేవారు ఆడవాళ్ళతో మాట్లాడ్డానికి బిడియంఉన్న వారుకూడా ఆమెతో స్వేచ్ఛగామాట్లాడేవారు ఆవిడకు పిల్లలుపుట్టకపోవటం ఎవ్వరికీ ఆశ్చర్యకరంగా తోచలేదనుకుంటాను. నాకు తోచలేదు! ఎటొచ్చీమామామ ఒక్కడే ఆవిణ్ణిపువ్వుల్లో పెట్టి పూజించినవాడు!

ప్రస్తుతం మనసంఘంలో స్త్రీకి విద్యాభ్యాసానికి ఎక్కువఅవకాశంలేదు, భర్తదగ్గరకి వచ్చేసరికి కాస్త అటూఇటూగా మృగంపతుగా ఉంటుంది! అదంతా నేనెరుగుదును అది అట్లాఉంచండి కాని కొంతకాలం కాపరంచేసినతరవాతనన్నా మనిషి మానవప్రపంచంలో పడకపోతే ఆతప్పుభర్తదే! లక్షచెప్పండి! మాఅత్త అంత నగుబాట్లమారిగాఉండటం మామదేతప్పు!

మామామ అన్నివిషయాల్లో చాలా తెలివిగలవాడు ఈఒక్కవిషయంలో అజ్ఞానానపడ్డాడని నమ్మాను. సామాన్యంగా ఏమనిషైనా తీసుకోండి, విడిగాచూసి భార్యదగ్గిర ఎట్లాఉండేది కనుక్కోలేం ఎటువంటివాడూ భార్యదగ్గిరమారిపోతాడు లేకపోతే ఎన్నడైనా మామామ అట్లా ప్రగల్భాలుపలికి ఎరుగునా? తనకు కోపంవస్తేట మాఅత్తయ్య భయపడిపోతుందిట! ఆకోపం నేను కనుక్కోలేనుట! ఎవడూ నోటితో నవ్వడు!

నాచదువు పూర్తిఅయినప్పటినించీ నేను సంవత్సరానికి తొమ్మిదినెల్లు మామామదగ్గిరే ఉండేవాణ్ణి మాఅత్తఎటువంటి ఛాందసంమనిషంటే, ప్రతివాడిమీద ఒంటికాలితో లేచేమనిషి, నానోరూ మంచిదికాకపోవటంవల్ల నాతో చాలామంచిగాఉండేది అదే ఇటువంటిమనుష్యులతత్వం వారిని లొంగదీయాలంటే నోటిదుడుకు చాలాఅవసరం నన్నుచూస్తే ఆవిడకు చాలాఇష్టంకూడాను!

ఇట్లాఉంటుండగా అయిదారునెల్లకిందట మామామయ్యకు పెంచుకుందామాఅని ఆలోచనకలిగింది

ఈపెంపకంవిషయంలో ఆయనఅభిప్రాయాలు నేను ఆదర్శంగాతీసుకున్నాను ఆయనఅభిప్రాయాలేమిటంటే—పెంపకం వంశం నాశనంకాకుండాఉంటుందనేఅభిప్రాయంతో చేసుకోరాదు పెంపుడు

కొడుకు నెయ్యిపురాలు వేసినా స్వంతకొడుకుకాడు! మనం ప్రాణంతో సమానంగా చూడగల పిల్లవాడు దొరికి తేనే తెచ్చి పెంచుకోవాలి ఆపిల్లవాడికి మనమీద ఆపేక్షఉండటం ఆవశ్యకం. మగపిల్లవాడేకావాలని నియమంలేదు.

మాఅత్తఅభిప్రాయాలు వీటికిసరిగా విరుద్ధంఅనుకోండి!

మామామ ఉన్నఇంటికి కొద్దిదూరంలో ఒక గోగిష్టిబ్రాహ్మడుండేవాడు. ఆయన కొడుకొకడుండే వాట్ట వాడు తండ్రిసంపాదించిన ఆస్తంతా పాడుచేసి తండ్రికి మందుపెట్టి దేశాలమీద లేచిపోయినాడు. ఆయనకు పన్నెండేళ్ళపిల్ల ఉండేది చక్కనిచుక్క ఎంతోబుద్ధిమంతురాలు. ఆపిల్ల ఒకరోజు మామామ దగ్గిరికివచ్చి వండుకోటానికి కాసినిబియ్యం పెట్టమనిఅడిగింది ఆబ్రాహ్మడూ ఆపిల్లా ఆఊరురావటం అదే కొత్త నేనక్కడేఉన్నాను మామామ ఆపిల్లనుచూసి ముచ్చటకలిగి ప్రశ్నలువెయ్యటం మొదలుపెట్టాడు. ఆచరిత్రంతా ఆపిల్లనోట వింటుంటే నాకు గుండెనీరయింది మామామ ఆపిల్లకు శేరుబియ్యం, ఉప్పు, మిరప కాయలూ మొదలైనసామగ్రి, కొంచెం చిల్లరడబ్బూ ఇచ్చి మళ్ళీరమ్మన్నాడు మర్నాడు.

కొద్దికాలానికి ఆబ్రాహ్మడుపోయినాడు నేనూ మామామా వెళ్ళి తగినసహాయం చేశాం. మామామ ఏడుస్తున్న ఆపిల్లనుచూపించి, "చూడరా, రాముడూ, అటువంటిపిల్లను దగ్గిరికితీసి సంరక్షించేభాగ్యం అందరికీలభిస్తుందా?" అన్నాడు- నేను మాట్లాడలేదు

ఆరాత్రే మామయ్య ఆపిల్లను తన ఇంటికి తెచ్చాడు. ఆపిల్లపేరు నీలవేణి. మామామనూ, ఆపిల్లనూ చూసినప్పుడల్లా నేను వారిద్దరూ ఏజన్మలోనో తండ్రీకూతుళ్ళనుకునేవాణ్ణి.

నీలవేణిని మాఅత్త అదివరకు ఎరుగును మామామ ఆపిల్లను మాఅత్తకుచూపి, "ఇప్పటినించీ ఈఅమ్మాయి మనింట్లోనేఉంటుంది," అన్నాడు.

"ఏ-మి-టీ?" అన్నది గయ్యాళికామమ్మగారు కళ్ళుపెద్దవిచేసి.

మామామయ్య నవ్వుతూ, "నీకు వినపడ్డది!" అన్నాడు.

"అవును. వినపడ్డది అర్థంకాలేదు," అన్నది మాఅత్త. అప్పటికామెకు బాగాపూనింది!

మామామ తొణకలేదు ఆయన ఎన్నడూతొణికి ఎరగడు "కావచ్చును. ఇకముందర్థమౌతుంది," అన్నాడు

ఏముంది? మామూలుసంభాషణే. అంతా అయినతరవాత మామామభార్య మనస్సునొచ్చిపోతుందేమో నని నీలవేణిని భగవంతుడిమీద పారేసి ఇంటికొస్తాడు నాకు ముందే తెలుసును!

"ఆపిల్లకు మైల తాక్కండి! ఏంపన్లు?" అన్నది మాఅత్తమొహం కండలుఊడ బెరుక్కుంటూ.

మామామ-ఇంకా నవ్వుతూనేఉన్నాడు!— నీలవేణిని దగ్గిరికితీసుకుని తలనిమురుతూ, "మైలా లేదు గీలాలేదు నేనీపిల్లను పెంచుకున్నాను చాలారోజులైంది." అన్నాడు నీలవేణి దూరంగాఉన్న నావంక ఒక్కసారిచూచి తలవంచుకున్నది.

మాఅత్త ఆమాటవినగానే మండిపడి "మీరుపెంచుకుంటే నేను పెంచుకోలేదు. నేనీబిచ్చగత్తెకు ఒక్కపూటవండిపెట్టను కావాలంటే మీరేపెట్టుకోండి, చేసుకోండి." అని మాఅత్తయ్య ఆగ్రహంతో వణుకుతూ వెనక్కుతిరిగింది

మామామయ్య ఇంకానవ్వుతూనే, "పోనీ నీకుఇష్టమైమాఇద్దరికీ భోజనంపెట్టేవరకూ నిన్ను బాధించం (నీలవేణితో) ఏమమ్మా! అంతేకాదూ?" ఆపిల్ల వంచినతల ఎత్తితేవట్టు!

ఆరాత్రి మామామయ్య పెంపుడుకుమార్తెతోసహా హోటల్లో భోంచేసివచ్చాడు. నేనామాటచెప్పినప్పుడు మాఅత్తయ్య రౌద్రమూర్తిఅయిపోయి "ఏమన్నా ఏడుచుకోనీ!" అన్నది.

మర్నాడు మామామ భార్యతో మామూలుగానే మాట్లాడుతూవచ్చాడు ఇంకా ఆవిడే ఆయనతో మాట్లాడలేదు. కాని భోజనంవేళకు తిరిగి ఇద్దరూ హోటలుకుపోయినారు మాఅత్త మామామకొక్కడికీ బియ్యంపోసింది కనిపెట్టుకూర్చున్నది నేను మళ్లీ చెప్పేను హోటలుకువెళ్లారని

"నిజమేనా?" అన్నదామె

"నిజం! నీతోడు!"

"బెదిరిస్తారా?" ఆమె మాట్లాడకుండాభోంచేసింది.

ఇక ఆమర్నాడు ఆమెలో గొప్పమార్పువచ్చింది బయటికి కనిపించినవిశేషం- ఏమిటంటే ఆరోజామె మొహం పాలిపోయిఉంది అతిశాగుడు తగ్గింది అసలు వాక్కేపడిపోయిందని చెప్పవచ్చు ఆరోజు ఆమె వండిన అన్నం చూస్తే పిల్లకూడా పోసినట్టు కనపడ్డది మామామ భార్యతో మామూలుగా మాట్లాడటం మానలేదు. భోజనానికిమాత్రం హోటలుకు వెళ్ళాక ఆయన స్నానంచెయ్యకపూర్వం మాఅత్తవచ్చి తొంగిచూసింది. స్నానంచెయ్య మనటానికేమో? కాని ఆయన అప్పుడే పోస్తున్నాడు స్నానానికి. అదీ చూసి ఆమె పీటవేసి విభూతీ, సంధ్యావార్చుకు నేపళ్లెం అవీ సిద్ధంచేసింది మామామమాత్రం సరాసరి హోటలుకువెళ్ళాడు.

ఆమర్నాడల్లా ఆమె ఏడుస్తున్నట్టు నాకు స్పష్టం అయింది. ఆమెను చూస్తే నాకు చాలా జాలికలిగింది. నేను ఒక్కటేఅనుకున్నాను అంతవరకూ ఆమె తనభర్తయొక్కస్వరూపం సాంతంగా చూడాలని ప్రయత్నించలేదు కాపరానికివచ్చిన కొంతకాలానికి ఆయనలో ఆమెకు నూతనశక్తి కనిపించింది. అంతదాకావస్తే నాకూఅంతే. ఆయన్నుచూస్తే నాకే భయంవేసింది. ఆయన భార్యసంగతి గమనించినట్టు కనపడలేదు

ఆరాత్రి నేను ఆయన దగ్గిరకూర్చున్నాను

"రాముడూ నీలవేణిని నువ్వుచేసుకోరా, ఇస్తాను!" అన్నాడాయన సరదాగా ఆపిల్ల ఆయన ఒళ్ళోనేకూర్చుంది

"సరే కాని, మామా! పాపం ఎందుకత్తయ్యను ఏడిపిస్తావు? పోయి సముదాయించు నేను చూడలేకుండా ఉన్నాను" అన్నాను

ఆయన చివాలునలేచి "పాపం! నాకు తెలీదునుమా!" అని లోపలికి పరిగెత్తాడు

అటువంటి మనిషితో ఏమిటిచెయ్యటం?

# గోష్పదీశ్వరా!

శ్రీమతి కొరప్రోలు వేంకటరంగమ్మగారు

(శ్రీగంగాలలితాసమేతగోష్పదీశ్వరస్వామి స్తవము)

ఉ. శ్రీమహనీయ సృష్టిలయశీలసురక్షణదక్ష సత్కృపా
ధామపికాశ దోషపరిభూత నితాంతతపోవిలాస వి
ద్యామయ గౌతమీవిమలవారినివాస ప్రశాంతిగోరి ని
న్నీమెయి వేడుచుంటి రజనీశకలాధర! గోష్పదీశ్వరా.